# 34 డివిజన్‌లో పారిశుధ్యం పాతరే!

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్ అభివృద్ధి పనులకు ఆమడ దూరంగా వుంది. ప్రజా ప్రతినిధులు గానీ, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులుగానీ ఈ డివిజన్‌పై దృష్టి సారించడం లేదు. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు, పాలకవర్గం పన్నుల రూపంలో ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసుకొంటున్నా అభివృద్ధి పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వున్నాయి.


పేరుకపోయిన చెత్తాచెదారం.


చూపుడుకే ఈ కొళాయి.

పారిశుధ్యం, డ్రైనేజి కాల్వలు, సిమెంటు రోడ్లు, త్రాగునీటి సమస్య, వీధిలైట్లు సక్రమంగా వెలగక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొనేవారు లేకుండా పోయారు.

కాంగ్రెస్ పార్టీకి చెందిన తాటి వెంకటేశ్వర్లు 34వ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గంలో అధికార పక్షానికి చెందిన వారైనప్పటికీ డివిజన్ అభివృద్ధికి మునిసిపల్ కార్పొరేషన్ ప్రతిపాదనలు సమర్పించి నిధులు మంజూరు చేయించుకోవడంలో చాలా వెనుకబడి పోయాడు. మిగిలిన డివిజన్‌లలో ఎంతోకొంత అభివృద్ధి పనులు జరుగుతున్నా తన డివిజన్ గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు కార్పొరేటర్‌పై వున్నాయి. డివిజన్‌లో చెత్తాచెదారం రోజుల తరబడి సిబ్బంది తొలగించకపోవడంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి.

34వ డివిజన్ పరిధిలో నీలగిరి సంఘం, మూలాపేట దక్షిణం వైపు కొంతభాగం కలుస్తాయి. ఈ ప్రాంతాలలో ముఖ్యంగా డ్రైనేజి కాల్వల సమస్య తీవ్రంగా వుంది. మురికినీరు వెళ్లేందుకు కాల్వలు నిర్మించకపోవడంతో మురికినీరంతా వీధులలోకి ప్రవహిస్తుంది. ఈ మురికినీటిలో నడిచి వెళ్లాలంటేనే చాలా ఇబ్బందిగా వుంటుందని స్థానికులు వాపోతున్నారు. అలాగే ప్రతిరోజు సరఫరా కావాల్సిన త్రాగునీరు రెండు, మూడురోజులకోసారి సరఫరా అవుతుంది.

మునిసిపల్ కార్పొరేషన్ డివిజన్‌ల అభివృద్ధికి సంబంధించి వివిధ గ్రాంట్ల నిధులు వున్నా వాటిని అన్ని డివిజన్‌లకు కేటాయించడంలో మార్గదర్శక సూత్రాలు పాటించకపోవడం వల్ల అయోమయం నెలకొంటున్నది. ఈ నేపథ్యంలో డివిజన్‌లో జరిగిన పనులు, సమస్యలపై స్థానికులు వెల్లడించిన అభిప్రాయాలు దిగువనిస్తున్నాం.

### వీధిలైట్లు వేయాలి!

మా డివిజన్ పరిధిలోని కాలనీలలో రాత్రిపూట వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదు. రాత్రిపూట వీధులలో నడిచి వెళ్లాలంటే భయంగా వుంటుంది. ఒంటరిగా నడిచి వెళుతున్న



మహిళల మెడల్లోని బంగారు సరుళ్లు, గొలుసులు గుర్తు తెలియని వ్యక్తులు మోటారు సైకిళ్లపై వచ్చి లాక్కెళ్తుంటారు. ఇప్పటికైనా మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలి.

ఫాతిమా

### త్రాగునీరు సరఫరా చేయాలి!

34వ డివిజన్‌లో త్రాగునీరు సక్రమంగా సరఫరా జరగక అనేక ఇబ్బందులు పడుతున్నాం. రెండు, మూడు రోజులకోసారి త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. మునిసిపల్



కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకొన్నా పట్టించుకోవడం లేదు. త్రాగునీరు సరఫరా చేయడంతోపాటు మురికికాల్వల నిర్మాణం కూడా చేపడితే బాగుంటుంది.

శ్రీనివాసులు

# అటవీ శాఖలో అక్రమాల పుట్టలు!

అడవులను అటవీ సంపదను కాపాడాల్సిన అటవీశాఖ అధికారులే పరోక్షంగా వాటిని భక్షిస్తున్నారు. నర్సరీలను పెంచడం, అటవీ భూములను చదును చేయడం, సామాజిక అటవీ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో వివిధ కార్యక్రమాలు చేపట్టాల్సిన అటవీశాఖ అధికారులు తూతూమంత్రంగా కార్యక్రమాలు నిర్వహించి లక్షలాది రూపాయల నిధులు స్వాహా చేస్తున్నారు. బంజరు భూముల్లో చెట్లను పెంచడం, చెరువు గట్లపై మొక్కలు నాటడం వంటి పథకాలు అధికారులకు లబ్ధి చేకూర్చిపెడుతున్నాయి.



నెల్లూరులోని జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయం.

ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గత సంవత్సరం 300 హెక్టార్లలో చెట్లునాటే కార్యక్రమం చేపట్టారు. 2009 - 10 ఆర్థిక సంవత్సరంలో 400 హెక్టార్లలో చెట్లు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. దీని కోసం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు అటవీశాఖ అధికారులు. ఈ శాఖ ఆధ్వర్యంలో నాటిన మొక్కలు ఏడు, ఎనిమిది సంవత్సరాల తర్వాత ఎత్తుగా పెరుగుతాయి. ఆతర్వాత వీటిని కటింగ్‌చేసి విక్రయిస్తుంటారు. కటింగ్ చేసిన చెట్లను టన్నుల రూపంలో అధిక ధరలకు విక్రయించి తక్కువ ధరలకు విక్రయించినట్లు రికార్డులలో నమోదుచేసి మిగిలిన సొమ్మును వాటాలుగా పంచుకొంటారు. ఈ విభాగం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు, పథకాల అమలు తీరును పర్యవేక్షించేందుకు ఒక రీజనల్ మేనేజర్, ముగ్గురు డివిజన్ మేనేజర్లను ప్రభుత్వం నియమించింది.

సామాజిక అటవీ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని 46 మండలాల్లో రోడ్లు, కాల్వగట్ల ప్రక్కన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టబోతున్నారు. తీర ప్రాంతంలోను, చెరువు గట్లపైన, పోరంబోకు భూములలో 300 హెక్టార్లకు పైగా, నర్సరీలలో మరో 30 లక్షల మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం కల్పించిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతుంటారు. భూమిని చదును చేయడం, మళ్లీ దున్నడం, మొక్కలు కొనుగోలు చేయడం, కూలీల చేత వీటిని భూమిలో నాటించడం వంటి పనులు కూడా చేయిస్తుంటారు. పై పనుల నిమిత్తం వినియోగించే ట్రాక్టర్లు, కూలీలకు తక్కువ నగదు చెల్లించి అధికంగా చెల్లించినట్లు బిల్లులు తయారుచేసుకొంటారు.

అలాగే నర్సరీలలో పెంచే మొక్కలను ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రాయితీతో విక్రయించాలన్న ప్రభుత్వ నిబంధన వుంది. అధికారులు మాత్రం దీనిని ఎక్కడా పాటించడంలేదని తేలింది. సబ్సిడీ క్రింద విక్రయించకపోయినా విక్రయిస్తున్నట్లు చూపుతుంటారు. మొక్కలు విక్రయించడం ద్వారా వచ్చిన సొమ్మును అటవీశాఖ ఖజానాలో జమ చేయడం లేదన్న ఆరోపణలు గతంలో కూడా వచ్చాయి. లక్ష్యానికి మించి ఎక్కువగా పెంచిన మొక్కలను లెక్కల్లో చూపకుండా విక్రయిస్తుంటారు. ఇదిలా వుండగా నర్సరీలలో రోజువారీ కూలీలుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.

ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టే పై కార్యక్రమాలకు కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నా ఆశించిన లక్ష్యాలు మాత్రం నెరవేరడం లేదు. అవినీతి, అక్రమాలకు పాల్పడడం అటవీశాఖ అధికారులకు అలవాటైపోవడంతో అటవీ సంపద దారిమళ్లుతున్నది. ఇప్పటికైనా వున్నతాధికారులు స్పందించి అటవీశాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాల్సిన అవసరం వుంది.

## ప్రమాదకరంగా మారుతున్న తెలంగాణా వేర్పాటు సమస్య

# వాదన స్థానంలో ఉద్యమం!

టిఆర్ఎస్ పార్టీని, దాని అధినేత కెసిఆర్‌ను భ్రష్టు పట్టించి వదిలేస్తే తెలంగాణావాదం అంతరించిపోతుందని ముఖ్యమంత్రి రచించిన వ్యూహం బెడిసికొట్టే ప్రమాదం కన్పిస్తున్నది. ఎన్నికలలో ఓటమిని సాకుగా చూపించి టిఆర్ఎస్ మీద ముప్పేట దాడి ప్రేరేపించాడు ముఖ్యమంత్రి. ఈ వ్యూహం అమలులో కెవిపి రామచంద్రరావు పాత్ర చాలా కీలకమైనది. టిఆర్ఎస్‌లో చాలామంది నేతలతో ఆయన లోపాయికార సంబంధాలు పెట్టుకొని వున్నారు. ఎన్నికలలో కూడా వారి సహకారంతో తెలంగాణాలో చాలా సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించాడు. కెవిపిని, వైఎస్‌ను నమ్ముకొంటే బేరం చాలా గిట్టుబాటుగా వుంటుందని అనుభవపూర్వకంగా అర్ధం చేసుకొన్న టిఆర్ఎస్ నాయకులు వారి వలలో పూర్తిగా పడిపోయారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి కెసిఆర్ మీద తీవ్ర స్థాయిలో దాడికి దిగారు. అందులో కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు కూడా కొందరున్నారు. దాదాపు 6 మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెవిపితో సంబంధాలు నెలకొల్పుకొన్నారని వదంతి. వారికి వుండేది కేవలం 10 మంది ఎమ్మెల్యేలు మాత్రమే. అంటే, హరీష్‌రావు, ఈటెల రాజేంద్ర, కెసిఆర్ కుమారుడు రామారావు తప్ప ఆ పార్టీకి శాసనసభలో ఎవరూ మిగిలే పరిస్థితి లేదన్న మాట. గత పర్యాయం కూడా టిఆర్ఎస్ నుంచి 11 మంది ఎమ్మెల్యేలను బయటకు లాగాడు కెవిపి రామచంద్రరావు.

దీనిఫలితంగా టిఆర్ఎస్‌పార్టీ సంక్షోభంలో కూరుకపోయింది. కెసిఆర్‌కు వూపిరి పీల్చుకొనే సందు కూడా దొరకడం లేదు. తన పార్టీలో ఏమి జరుగుతున్నదో అర్ధంకూడా కావడం లేదాయనకు. తన గుట్టుమట్లు, అనుపానులు పూర్తిగా తెలిసిన ఎమ్మెల్సీ దిలీప్ వంటివారు కూడా వున్నట్లుండి తిరుగుబాటు ప్రకటించి, కొత్త కుంపటి వెలిగించడం జీర్ణించుకోలేకపోతున్నాడు. తనకు ఎదురుగా నిలబడి మాట్లాడడానికి కూడా సాహసం చేయనివారు తనపై తిట్ల దుమ్ము ఎత్తిపోయడం వూహించలేకపోతున్నాడు.

సంక్షోభంతో, చీలికలు పేలికలతో టిఆర్ఎస్ అంతరించిపోతే, ప్రత్యేక తెలంగాణా వాదన కూడా కనుమరుగైపోతుందన్నది వైఎస్ అంచనా. తెలంగాణావాదం సజీవంగా వుండడం రాష్ట్రానికి ఏ మాత్రం క్షేమం కాదని ఆయన నమ్మకం. సమైక్యంగా వుంటేనే రాష్ట్రానికి భవిష్యత్తు అన్నది ఆయన



భావన. తన బొందిలో ప్రాణం వుండగా రాష్ట్ర విభజన జరగదని ఒకటికి పదిమాట్లు బహిరంగంగానే స్పష్టం చేశాడు కూడా. టిఆర్ఎస్ సంక్షోభంతో ఆ సమస్య శాశ్వతంగా తొలగిపోతుందని అంచనా.

అయితే పరిస్థితి ఆ తీరులో కన్పించడం లేదు. గత తొమ్మిదేళ్లుగా కెసిఆర్ తన తెలంగాణావాదాన్ని కేవలం ఎన్నికల రాజకీయాలకు, ఢిల్లీ బేరసారాలకు మాత్రం పరిమితం చేశాడు. ఎక్కడా ఎప్పుడూ గ్రామాలకు వెళ్లి, ప్రజలను కలిసి దానికొక ఉద్యమ రూపం ఇవ్వడానికి ప్రయత్నం చేయలేదు. ఉద్యమంగా నడిపితే 1969 నాటి పరిణామాలు పునరావృతమౌతాయన్నది భయం. మారిన సామాజిక స్థితిగతుల వల్ల ఉద్యమాలు నిర్మించడం అంత సులభం కాదని, తెలంగాణాలో నక్సల్స్ ప్రభావం వల్ల ఉద్యమం తన అదుపులో వుంటుందన్న హామీ కూడా లేదని కెసిఆర్ భావన. అందువల్లనే ఆయన ఆ జోలికి వెళ్లలేదు. అయితే ఇప్పుడు తన అస్థిత్వానికే ముప్పు రావడంతో ఆయన ఆలోచనలో మార్పు కన్పిస్తున్నది. తెలంగాణా మేధావులు కూడా ఇంతకాలం అనుసరించిన పోకడ వల్లనే ఈ దుర్ఘటననే నిశ్చయానికి వచ్చారు. ఎట్టి పరిస్థితులలోనూ రాష్ట్ర విభజన కోరికను వదలుకోవడానికి వారు సిద్ధంగా లేరు. ఎన్నికల రాజకీయాల వల్ల ప్రయోజనం లేదన్న భావన వారిలో ఉద్యమ రూపకల్పన ఆలోచనలను రేకెత్తిస్తున్నది. పార్టీ సంక్షోభాన్ని అధిగమించడానికి తెలంగాణా జిల్లాలన్నిటిలో గ్రామగ్రామం పర్యటించాలనే నిర్ణయానికి వచ్చాడు కెసిఆర్. ఓట్ల రూపంలో మద్దతు ఇవ్వమని అభ్యర్థించడం కాకుండా, సమస్యలపై ఉద్యమించమనే పిలుపుతో ప్రయత్నించాలన్నది ప్రయత్నం.

కెసిఆర్ చాలా ప్రమాదకర రాజకీయవాది. ప్రజలను ఆకట్టుకొనే ఉపన్యాసకళ ఆయన ప్రత్యేకత. రాజకీయ కార్యక్రమాల నిర్వహణలో కూడా ఆయనకు అపారమైన ప్రతిభ వుంది. వీటన్నిటినీ మేళవించి కెసిఆర్ తెలంగాణా పల్లెలలో పర్యటన మొదలుపెడితే, ఒక వాదంగా వున్న తెలంగాణా అభిలాష ఉద్యమంగా రూపుదిద్దుకోవడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అదే జరిగితే, వైఎస్ వ్యూహం బెడిసి కొట్టినట్లే లెక్క. ఆర్థికమాంద్యం ఫలితంగా యువతీ యువకులలో నిరుద్యోగం బాగా పెరిగిపోతున్నది. ఇంజినీరింగ్ చదివినవారికి కూడా ఉద్యోగాలు దొరకడం లేదు.

తొరవ 14వ పేజీలో

ఉత్తరక్రియలు



1930 2009

కీ॥శే॥ శ్రీ తూపిలి రాధయ్యగారు
RKT పెట్రోల్ బంక్, సుబేదారుపేట, నెల్లూరు.

స్వయంకృషికి మారుపేరుగా నిలచి, ఆప్యాయతానురాగాలు
మాకు పంచి అందరి శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించిన
మా ఇంటి దైవం, మా తాతగారైన

శ్రీ తూపిలి రాధయ్య గారు

14.6.2009వ తేదిన స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్ధిస్తూ...

అశ్రునయనాలతో...

కుమార్తె : అనూరాధ (జ్యోతి)
మనుమలు : పవన్‌కుమార్ - శిరీష
గురుసాయి ప్రవీణ్ - రాధిక
యామినీ ప్రదీప్
మునిమనుమరాండ్రు : షర్మిలాపద్మశ్రీ, లీలామహాలక్ష్మి

పెద్దకర్మ
24.6.2009వ తేది బుధవారం ఉదయం నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట - రేగులవారివీధిలోని పిల్లల హాస్పిటల్ దగ్గరగల మా స్వగృహము నందు జరుగును. సమయాభావం వలన బంధుమిత్రులకు పత్రికాముఖంగా తెలియజేయడమైనది.
ఫోన్: 2309689, సెల్: 99898 06604

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.